





# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట

బుధవారం 28 మే 2025


## ప్రాధాన్యత కార్యక్రమాల అమలు లో కలెక్టర్‌లు

# కీలక పాత్ర పోషించాలి

## : సీఎం రేవంత్ రెడ్డి

- వేదలకు చుట్టంలా భూ భారతి చట్టం పని చేస్తుంది.
- ధాన్యం కొనుగోలు వివరాలు ఎప్పటికప్పుడు మీడియాకు అందించాలి.
- అసత్య ప్రచారాలు చేసే వారిపై కఠినంగా వ్యవహరించాలి.
- మండలాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ధరల నియంత్రణ కమిటీ ఏర్పాటు.
- ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు టోకెన్ ద్వారా ఉచిత ఇసుక సరఫరా.
- జూన్ 3 నుండి జూన్ 20 వరకు అన్ని మండలాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలి.
- నకిలి విత్తనాల అమ్మే వారి పై పీడీ యాక్ట్ నమోదు చేయాలి.
- వానాకాలం ముందస్తు సాగు రైతులను సన్నద్దం చేయాలి.



- వానాకాలం పంట సాగుకు ఎరువులు, విత్తనాల కొరత రాకుండా చర్యలు.
- అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతుల పంట వివరాలు సమర్పించాలి.
- ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, ధాన్యం కొనుగోలు, వ్యవసాయ శాఖ పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి సమీక్ష.

మిగతా 4లో

## ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

- వరిధాన్యం తేమశాతం రాగానే వెంటనే లోడ్ చేసేందుకు చర్యలు తీసుకోవాలి
- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ మను చౌదరి



మిగతా 5లో

## మెదక్, రామయంపేట్ మున్సిపాలిటీల అభివృద్ధి, ప్రజారోగ్య రక్షణ శానిటేషన్ లో భాగంగా పటిష్ట.. కార్యచరణ ప్రణాళిక ద్వారా చర్యలు..

## : శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు.



మిగతా 8లో

## సదాశివపేట అవినీతి అంశాలపై జిల్లా కలెక్టరుకు వినతిపత్రం

## - చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నేతల డిమాండ్



సదాశివపేట మేజర్ న్యూస్ : సోమవారం నాడు జిల్లా కేంద్రంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో సదాశివపేట పట్టణంలో కొనసాగుతున్న అవినీతి చర్యలపై జిల్లా అధికారులకు వినతిపత్రం సమర్పించడమైంది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, ఆర్డీవో సమక్షంలో సదాశివపేటకు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. అవినీతి అంశాలపై చట్టరీత్యా తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

**వినతిపత్రంలో ప్రస్తావించిన ప్రధాన అంశాలు ఇవీ:**

**1.టీఎన్జీవో భవనం అనుమానాస్పద నిర్వహణ:** సదాశివపేట పట్టణంలో ఉన్న టీఎన్జీవో భవనం యాజమాన్యంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ భవనం పురపాలక సంఘానికి రూ. 27 లక్షలకుపైగా పన్ను బాకీగా ఉంది. భవనంలోని షాపులు, హాస్టల్ కిరాయిదారులు ఎవరికెంత కిరాయం చెల్లిస్తున్నారన్నది స్పష్టత లేకపోవడంతో, దీనిపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను కోరారు.

**2. సీలింగ్ భూముల అక్రమ రిజిస్ట్రేషన్:** సదాశివపేట సర్వే నంబరు 181లోని సీలింగ్ భూమిని ప్రస్తుత ఎమ్మెల్యే భార్య చింత అరుణ పేరుపై పట్టా మార్చుకొని అధిక ధరకు అమ్మారని ఆరోపించారు. ఈ భూముల రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు (555/2000, 1032/2000, 2070/2000, 1243/2001, 698/2003, 775/2009) ఆధారంగా సదరు రిజిస్ట్రేషన్లు చట్టబద్ధంగా జరిగాయా అనే కోణంలో విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని నేతలు డిమాండ్ చేశారు.

**3. రోడ్డుపై ఆక్రమణ – గురు నగర్ కాలనీలో నిర్మాణం:** గురు నగర్ కాలనీలో మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ చింత గోపాల్ నిర్మిస్తున్న ఇంటి సమీపంలోని 30 ఫీట్ల రోడ్డును ఆక్రమించి 20-25 ఫీట్లుగా మార్చడమయ్యిందని ఆరోపించారు. నిర్మాణం సెట్‌బ్యాక్ లేకుండా జరుగుతున్నట్టు తెలిపారు. రోడ్డు ఆక్రమణను వెంటనే తొలగించి ప్రజాస్వామ్య ప్రమాణాలను నిలబెట్టాలని వారు కోరారు. ఈ వినతిపత్రాన్ని సమర్పించిన కార్యక్రమంలో సదాశివపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్ గుండు రవి, కాంగ్రెస్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్ సాబీర్, వీరన్న, తుకారాం, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.జిల్లా అధికారులు ఈ విషయాలపై స్పందించి తగిన చర్యలు తీసుకుంటారో లేదో చూడాల్సి ఉంది.

# కొమ్మూరిని కలిసిన చేర్యాల మండల నాయకులు

చేర్యాల మేజర్ న్యూస్: కొద్దిరోజుల క్రితం కాలికి గాయం అయ్యి హైదరాబాద్ లో విశ్రాంతి తీసుకుంటున్న కొమ్మూరి ప్రతాప్ రెడ్డిని మండల నాయకులు ఆయనను మంగళ వారం రోజున కలిసి వారి యోగక్షేమాల గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంజ మల్లేశం, చేర్యాల మండల అధ్యక్షులు కొమ్ము రవి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాకేష్ కృష్ణన్ , రాంపూర్ మాజీ సర్పంచ్ రంగు శివశంకర్ గౌడ్ , నల్ల పోచమ్మ టెంపుల్ చైర్మన్ గూడెపు మహేష్ చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బైరగోని భాను ప్రకాష్ గౌడ్ , చేర్యాల మండల యువజన కాంగ్రెస్ కీలక నాయకులు ఆరుట్ల వినీత్ బాబు తో పాటు తదితర ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది.



# షరతులు లేకుండా సంక్షేమ పథకాలు అమలు చేయాలి

**: సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందె అశోక్ - గుర్జకుంటకు డబుల్ బీటీ రోడ్డు నిర్మించాలి**

**- సీపీఐ గుర్జకుంట గ్రామ కమిటీ ఎన్నిక**




చేర్యాల ,మేజర్ న్యూస్ : ప్రభుత్వం పేదలకు అందించే సంక్షేమ పథకాలను ఎలాంటి షరతులు లేకుండా అమలు చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం గుర్జకుంటలో నిర్వహించిన సీపీఐ గ్రామ శాఖ 2వ మహాసభకు నంగి కనకయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అందె అశోక్ హాజరై మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇచ్చే ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం పథకాలకు సిబిల్ స్కోర్, నాలుగు చక్రాల వాహనాలు వంటి నిబంధనలు తొలగించి ఎలాంటి షరతులు లేకుండా సంక్షేమ పథకాలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. గుర్జకుంట గ్రామంలో రోడ్డు పూర్తిగా ధ్వంసమై ప్రయాణికులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వారి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని డబల్ బీటీ రోడ్డు మంజూరు చేసి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వంద సంవత్సరాల చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీకి పూర్వవైభవం తీసుకురావడం కోసం పార్టీ బలోపేతానికి ప్రతీ ఒక్కరు కృషి చేయాలని అన్నారు. సీపీఐ గుర్జకుంట గ్రామ కమిటీ ఎన్నికలలో భాగంగా గ్రామ కార్యదర్శిగా నంగి కనకయ్య, సహాయ కార్యదర్శులుగా బస్వరాజు నర్సయ్య, నంగి సత్తయ్య, కోశాధికారిగా బొమ్మ అయిలయ్య, సోషల్ మీడియా అధ్యక్షులుగా శనిగరం శ్రీనివాస్, ప్రచార కార్యదర్శిగా నంగి అనీల్, కార్యవర్గ సభ్యులుగా శెట్టె రాములు, నంగి సిద్దయ్య, బొమ్మ అశోక్, నంగి సత్తయ్య 11మంది ఎన్నికయ్యారు. అనంతరం నూతన కార్యదర్శి కనకయ్యను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, డివిజన్ నాయకులు జంగిలి యాదగిరి, పాల్గొన్నారు.

# ఎన్ సి సి శిబిరాన్ని ప్రారంభించిన కల్నల్ రమేష్



పటాన్ చేరు మేజర్ న్యూస్ : ఎన్ సి సి క్యాడెట్ల వార్షిక శిక్షణ శిబిరాన్ని కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ రమేష్ సరియల్ మంగళవారం ఉదయం లాంచనంగా ప్రారంభించారు.. గీతం విశ్వవిద్యాలయం రుద్రారం ప్రాంగణంలో నిర్వహిస్తున్న ఈ శిబిరాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ... గీతం విశ్వవిద్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసి నిర్వహణ కోసం మంచి వసతులను కల్పించడమే గాక అద్భుతమైన ఏర్పాట్లు చేసి గీతం యాజమాన్యానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.. క్యాడెట్లు కఠినమైన శిక్షణ పొందేందుకు విలువైన జీవిత నైపుణ్యాలను నేర్చుకోవడానికి వ్యక్తిత్వాన్ని పెంపొందించుకోవడానికి ఒక వేదికగా ఇటువంటి శిబిరాలు ఉపకరిస్తాయని కల్నల్ రమేష్ చెప్పారు.. దేశంలోని బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగడానికి ఏదో మంచి అవకాశం గా అభివర్ణించారు ప్రతి సవాళ్లను స్వీకరించాలని ప్రతి కార్యక్రమం నుంచి నేర్చుకునే ఉత్తమ



పౌరులుగా ఎదగాలని ఆయన అభినందించారు.. ఈ కార్యక్రమంలో గీతం అధ్యాపకులు యువత క్యాడెట్లు పాల్గొన్నారు.

# సిద్దిపేట పద్మశాలి సమాజ ఎన్నికల్లో కాముని రాజేశం ప్యానల్ గెలుపు

సిద్దిపేట,మేజర్ న్యూస్ : సిద్దిపేట పట్టణ పద్మశాలి సమాజానికి ఆదివారం బ్యాలెట్ ద్వారా ఎన్నికలు జరగగా 3,550 ఓట్లకు గాను 2,221 ఓట్లు పోలయ్యాయి.సోమవారం ఉదయం మొదలైన ఓట్ల లెక్కింపు రాత్రి వరకు కొనసాగింది.అధ్యక్షులుగా కాముని రాజేశం,ప్రధాన కార్యదర్శిగా సిరిగాది బాల్ రాజు అంబులెన్స్, ఉపాధ్యక్షులుగా పెద్ది అశోక్, ఇప్పకాయల శ్రీహరి,సహాయ కార్యదర్శులుగా గుండు రవితేజ,చిలుక ఆంజనేయులు,కోశాధికారిగా సూరం ప్రసాద్,కార్యవర్గ సభ్యులుగా పెద్ది శ్రీనివాస్,బైరీ ప్రకాష్,దీకొండ మహేష్, కొండబత్తిని రాజ్ కోటి,పేర్ల రాజేంద్రప్రసాద్,దండే సంతోష్ కుమార్,ఆడేపు నాగరాజు,వీరబత్తిని నగేష్,గొట్టిపాముల జలజ,శ్రీమాల్ సునీత,పుట్ట సంగీత విజయం సాధించారు.ఈ ఎన్నికల్లో ఒక ప్యానెల్లో 18 మంది సభ్యులతో రెండు ప్యానెల్లు పోటీ పడగా కాముని రాజేశంకు చెందిన ప్యానెల్లో 16 మంది సభ్యులు భారీ మెజార్టీతో గెలుపొందారు.చేర్యాల మల్లికార్జున్ ప్యానల్ నుండి ప్రధాన కార్యదర్శి,ఈసీ మెంబర్ లు గెలుపొందారని ఎన్నికల అధికారి మామిడాల గౌరీ మోహన్ ధ్రువకరించి ప్రకటించారు.విజయం సాధించిన అభ్యర్థులను శాలువాతో సత్కరించి,స్వీట్లు పంచుకొని అభినందనలు తెలిపారు పద్మశాలి సమాజ సభ్యులు.ఆరోసారి అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన కాముని రాజేశం మాట్లాడుతూ తన కార్యవర్గంతో కలిసి తమ సమాజాభివృద్ధికి నిరంతరం పాటు పడుతూ పద్మశాలి సమాజాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానన్నారు. ఈ సందర్భంగా కాముని రాజేశంను వారి కార్యవర్గాన్ని పలువురు అభినందించారు అభినందించిన వారిలో తెలంగాణ రాష్ట్ర బీసీ బహుజన సంక్షేమ సంఘం యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు సింగోజు మురళీకృష్ణ ఆచార్యులు కూడా ఉన్నారు.





# రామాయంపేట మున్సిపాలిటీలో

**: మున్సిపల్ అధికారులతో మెదక్ ఆర్డీవో రమాదేవి సమీక్ష**



రామాయంపేట మేజర్ న్యూస్ : మంగళవారం , రామాయంపేట మున్సిపాలిటీలు ప్రగతి పదంలో నడిచే విధంగా మెదక్ ఆర్డిఒ, రమాదేవి ప్రత్యేక బాధ్యతలలో భాగంగా రామాయంపేట మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించి పారిశుద్ధ్యం, తాగునీరు, వీధి దీపాలు, చెత్త సేకరణ, సీజనల్ వ్యాధులు, ఫాగింగ్ సంబంధిత అంశాలపై సంబంధిత మున్సిపల్ సిబ్బందితో సమీక్షించారు.

ఈ సందర్భంగా ఆర్డీవో రమాదేవి మాట్లాడుతూ...రామాయంపేట మున్సిపాలిటీలు ప్రగతి పథంలో నడవాలనే ఉద్దేశంతో మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని దానికి అనుగుణంగా క్షేత్రస్థాయిలో యుద్ధ ప్రతిపాదికన చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి చర్చించామన్నారు. వర్షాకాలం ప్రారంభమైనందున శానిటేషన్ మరియు క్లోరినేషన్ పై , పారిశుద్ధ్యం పై చర్యలు తీసుకుంటూ - సీజనల్ వ్యాధుల ప్రజలకు సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు సుదీర్ఘంగా వివరించడం జరిగిందన్నారు. నిరు నిల్వ ఉన్న ప్రదేశాలలో ఆయిల్ బాల్ వేయుటం మరియు ఫాగింగ్ చేయడం, తడి పొడి - చెత్త సేకరణ,నీరు నిలిచిన సామాను అనగా పాత టైర్లు కూలర్ పాత బూట్లు కుండలు తదితరుల వస్తువులలో నీరు నిల్వ ఉంటుంది కనుక వాటినితొలగించడం వంటివి చేయాలన్నారు, దోమల మందు పిచికారి బయోలార్వాను (స్ప్రే) చేయడం, మురికి కాలువలు వెంటనేచెత్తను తొలగించాలని. చెప్పారు. మీరు చేపట్టిన అన్ని అంశాలకు సంబంధించి ఒక రిజిస్టర్లు రోజు తేదీల వారిగా ఎక్కడ ఏం పని చేసినారు రాయాలన్నారు.

ఈ కార్యక్రమంలో రామాయంపేట మున్సిపల్ కమిషనర్ , దేవేందర్, తాసిల్దార్ రజని, టీపీసీసీ కార్యదర్శి చౌదరి సుప్రభాత్ రావు తో పాటు సంబంధిత మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విత్తన దుకాణాల తనిఖీ




రామాయంపేట మేజర్ న్యూస్ : రామయంపేట మండల కేంద్రంలోని పలు విత్తన దుకాణాలను వ్యవసాయ శాఖ మరియు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సంయుక్తంగా తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి వ్యవసాయ సహాయ సంచాలకులు రాజ నారాయణ మరియు ఎస్సై లు బాల రాజు మరియు శ్రీ మల్లికార్జున్ పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరూ విత్తన డీలర్లు విత్తన చట్టం ప్రకారం వ్యాపారం నిర్వహించుకోవాలని ఎప్పటికప్పుడు రికార్డులను సరి చేసుకోవాలని రైతులకు అమ్మినటువంటి విత్తనాలకు తప్పనిసరిగా బిల్లు అందించాలని ఆదేశించడం జరిగింది.

# విత్తనాలు కొనుగోలులో రైతులు అప్రమత్తంగా ఉండాలి

## - ప్రైవేటు ఫర్టిలైజర్స్ పెటిసైడ్స్ - ఉమ్మడి జిల్లా చైర్మన్ రామా గౌడ్

కొండాపూర్ మెజర్ న్యూస్ : వానకాలం (ఖరీఫ్) సాగుకు విత్తనాలు కొనుగోళ్లు చేసే ముందు రైతులు వ్యవసాయ శాఖ ద్వారా లైసెన్స్ పొందిన అధి కృత డీలర్ నుంచి విత్తనాలను కొనుగోలు చేయాలి. విత్తనాలు కొనుగోలు సమయంలో బిల్లులో విత్తన రకం నంబర్, గడువు తేదీ, కొనుగోలు తేదీ, డీలర్ సంతకం, రైతు సంతకం బిల్లులో ఉండేలా చూసుకోవాలి. లూజుగా ఉన్న సంచులు, పగిలిన ప్యాకెట్లు, తెరిచిన డబ్బాలు, గడువు దాటిన విత్తనాలను కొను గోలు చేయొద్దు. బిల్లులో విక్రయదారుని పేరు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమ్మకపు నంబర్, విత్తనాలు ప్యాకెట్, డబ్బా, సంచిలపై సీలు ఉండా లేదా నిర్ధారించుకోవాలి, విక్రయదా రుడు ఇచ్చే కర పత్రాలను తీసుకొని వాటిలో పేర్కొన్న అంశా లను సరిచూసుకోవాలి. విత్తనాలు కొనుగోలు చేసిన బిల్లును పంటకాలం పూర్తయ్యే వరకు జాగ్రత్తగా దాచి పెట్టుకోవాలి, విత్తనాలు సాగు చేసిన అనంతరం మొలకెత్తే దశలో, పూత దశలో లోపాలు కనిపిస్తే వ్యవసాయాధికారులను సంప్రదించాలి.

**ఎరువుల కొనుగోలులో..** లైసెన్సు ఉన్న డీలర్ వద్దనే ఎరువులను కొనుగోలు చేయాలి. బిల్లును పంటకాలం పూర్తయ్యే వరకు జాగ్రతగా దాచి పెట్టుకోవాలి. ఎరువుల సంచులు మిషన్ కుట్టుతో ఉన్న వాటిని కొను గోలు చేయాలి. చేతితో కట్టిన వాటిని కొనుగోలు చేయరాదు. ఎరువుల ప్రామాణిక పోషకాల వివరాలు, ఉత్పత్తి సంస్థ పేరు, ఉత్పత్తి దారుడి పేరు ఉందా లేదా తప్పని సరిగా చూసుకోవాలి. ఎరువుల నాణ్యతపై అనుమానం వస్తే ఎరువులను వ్యవసా యాధికారులకు చూపించి పరీక్షకు పంపాలి. అన్య పదార్థాలు కనిపిస్తే ఆ ఎరువులను కల్తీలుగా గుర్తించాలి.



**క్రిమిసంహారక మందుల కొనుగోలులో..** పంటలు సాగు చేసిన అనంతరం ఆశించే చీడపీడల నివా రించే క్రిమిసంహారక మందుల కొనుగోలు సమయంలో రైతులు జాగ్రత్తలు పాటించాలి. వ్యవసాయ, ఉద్యానవన, శాస్త్ర శాస్త్రవేత్తల సూచనలు పాటించాలి.

**విత్తనాలు, ఎరువుల కొనుగోలులో జాగ్రత్తలు తప్పనిసరి**

తక్కువ ధరలు, ఆఫర్లు నమ్మొద్దు.

నాణ్యమైన వి ఎంపిక చేసుకుంటే మేలు

వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారుల సూచనలు తప్పకుండా పాటించాలి. వేత్తలు సూచించిన మందులను మాత్రమే కొనుగోలు చేయాలి. అవసరానికి మించి మందులు కొనుగోలు చేయ రాదు, పురుగు మందుల డబ్బాలపై వజ్రాకారంలో పురుగుల మందు స్థాయిని తెలిపే రంగులు ఉంటాయి, అత్యంత విష పూరితమైతే నీలం రంగు, స్వల్ప విష పూరితమైతే ఆకుపచ్చ రంగు గుర్తులు ఉంటాయి. పంటకు ఆశించిన చీడ పురుగుల నివారించేందుకు రెండు, మూడు రకాలు కలిపి వాడరాదు. వాడిన డబ్బాలు, సీసాలను ఖాళీ అయిన తర్వాత ధ్వంసం చేయాలి, లేదా గుంతలో పూడ్చి వేయాలి.

# క్రీడలు మానసికొల్లసానికి - స్నేహసంబందాల వారధి గా నిలుస్తాయి

## : శాలిపేట్ లో క్రికెట్ ప్రీమియర్ లీగ్ సీజన్ 2 ప్రారంభించిన బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పట్లోరిరాజు



చిన్న శంకరంపేట మేజర్ న్యూస్: చిన్నశంకరంపేట మండలంలోని శాలిపేట్ గ్రామంలో శాలిపేట్ క్రికెట్ ప్రీమియర్ లీగ్ మ్యాచ్ ను బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పట్లోరి రాజు మరియు తాజా మాజీ సర్పంచ్ సాయం పోచయ్య తో కలిసిమంగళవారం నాడు ప్రారంభించారు ఈలీగ్ మ్యాచ్ లో ఎం హెచ్ రైజర్స్ - ఆర్ కె వారియర్స్ జట్లు తలపడనున్నాయి మొత్తం ఆరు జట్లు ఈ లీడ్ లో పాల్గొనడం జరుగుతుంది అనంతరం పట్లోరి రాజు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దేహ దారుడ్యా నికి -స్నేహభావం పెంపొందించడానికి దోహదపడతాయని తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలోతాజా మాజీ సర్పంచ్ సాయం పోచయ్య ఐరేని శ్రీనివాస్ గౌడ్ దాసారం శంకర్ ,వెంకట్, పోతరాజు రాజు, తిరుపతి, మహేష్, అత్తిలి నాగరాజు, పాండు, సురేష్ గౌడ్ మరియు క్రీడాకారులు ఆర్గనైజర్లు గురుపాదం నాగరాజు రవి శ్యాములు రవిగౌడ్ వెంకటేశం శశికాంత్ రమేష్ తిరుపతి పాల్గొనడం జరిగింది.

# ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు



బెజ్జంకి,మేజర్ న్యూస్: ఆయిల్ ఫామ్ సాగుతో దీర్ఘకాలం అధిక లాభాలు గడించే అవకాశం ఉంటుందని ఉద్యానవన శాఖ అధికారి బాలాజీ అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని ఉద్యానవన, మండల వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో రైతులకు ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఉద్యానవన అధికారి బాలాజీ హాజరై మాట్లాడారు.ఆయిల్ ఫామ్ సాగుకు మొదటి మూడు సంవత్సరాలు కష్టపడితే తర్వాత 30 సంవత్సరాల వరకు లాభాలు అర్జించవచ్చున్నారు.ప్రకృతి వైపరీత్యాలు,జంతువుల బెడదతో ఈ పంటకు ఎలాంటి నష్టం ఉండదన్నారు.ఈ పంట సాగును ప్రోత్సహించడానికి ప్రభుత్వం పెద్ద ఎత్తున రాయితీ ఇస్తుందన్నారు.కావున రైతులు ఆయిల్ ఫామ్ సాగుకు ముందుకు రావాలని పేర్కొన్నారు.

అనంతరం ఏవో సంతోష్ మాట్లాడుతూ.మండల పరిధిలో ఆయిల్ ఫామ్ సాగు చేసిన ఇద్దరు రైతులు ఇప్పటి వరకు 9టన్నుల గెలలను ఉత్పత్తి చేయడం జరిగిందని.వారు ప్రతి15రోజులకు ఒకసారి గెలలను కోయడం జరుగుతుందన్నారు. ప్రతి ఏటా ఎకరాకు రూ. 1.50 లక్షల నుండి రూ. 2లక్షల వరకు నికర లాభం ఉంటుంద తెలిపారు.ఈ సందర్భంగా ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన కల్పించివారి అనుమానాలను నివృత్తి చేశారు.కార్యక్రమంలో ఆయిల్ ఫెడ్ అధికారి రాములు,ఆయిల్ ఫెడ్ సిబ్బంది,వ్యవసాయ విస్తరణ అధికారులు,రైతులు పాల్గొన్నారు.



# టీజేఎఫ్ రజతోత్సవాల పోస్టరర్ల ఆవిష్కరణ

గజ్వేల్ మేజర్ న్యూస్: తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం (టీజెఫ్) రజతోత్సవ సంబురాల పోస్టర్లను గజ్వేల్ పట్టణంలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గజ్వేల్ నియోజక వర్గ అధ్యక్షులు నవీన్ కుమార్,ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో అత్యంత కీలకపాత్ర పోషించిన టీజెఫ్ 25 వసంతాల సంబురాలు జరుపుకోవడం ఎంతో గర్వకారణమని పేర్కొన్నారు.దశాబ్దాల పాటు దగాపడ్డ తెలంగాణ ప్రజల విముక్తి కోసం మలి దశ ఉద్యమంలో ప్రజలను చైతన్య పరచడంలో తెలంగాణ జర్నలిస్టులు కీలక పాత్ర పోషించారని వారు గుర్తుచేశారు.ఈ నెల 31న హైదరాబాద్ లోని జలవిహార్ లో నిర్వహిస్తున్న రజతోత్సవాలకు గజ్వేల్ నియోజకవర్గం నుండి జర్నలిస్టులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు.ఈ



పోస్టర్ ఆవిష్కరణలో టియుడబ్ల్యూజే 143 గజ్వేల్ సభ్యులు ఏం. కరుణాకర్, సీహెచ్ కృష్ణ, మల్లేశం, శంకర్, యాదగిరి, కర్ణాకర్, ప్రభాకర్, నరేష్, ఎం. స్వామి, భాను, తదితరులు పాల్గొన్నారు.

# సౌమ్య రెడ్డి కి సోమేశ్వర్ రెడ్డి భరోసా



దుబ్బాక మేజర్ న్యూస్: జాతీయ స్థాయిలో థాయిలాండ్ లో జరిగిన 4వ ఏషియన్ మహిళా క్రీడల్లో భారతదేశపు తరపున ఆడి సిల్వర్ మెడల్ సాధించిన అక్బర్ పేట భూంపల్లి మండలం జంగపల్లి గ్రామ క్రీడాకారిణి పోసానిపల్లి సౌమ్యా రెడ్డి ని తన స్వగృహంలో కలిసి శాలువాతో సత్కరించిన టిపిసిసి సీనియర్ నాయకులు మద్దుల సోమేశ్వర్ రెడ్డి అనంతరం సోమేశ్వర్ రెడ్డి సౌమ్య తో మాట్లాడుతూ క్రీడల్లో ఇంకెన్నో విజయాలు సాధించాలని దేశానికి మన రాష్ట్రానికి ఉన్న ఊరుకి కన్న తల్లిదండ్రులకి గొప్ప పేరు తీసుకురావాలని కోరారు, ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు ఉన్న అన్ని విధాలుగా వ్యక్తి గతంగా తోడుగా ఉంటానని ప్రభుత్వ పరంగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు, జంగాపల్లి గ్రామం లో నిర్వహించినటువంటి బొడ్రాయి పండుగ, మైసమ్మ పండుగ లో పాల్గొని గ్రామస్థులతో కలసి అమ్మ వారి దీవెనలు తీసుకున్నారు.

# రైతులకు అందుబాటులో జీలుగా పచ్చి రొట్ట విత్తనాలు



మద్దూరు/మేజర్ న్యూస్: మద్దూరు మండల కేంద్రంలోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం అందించే 50 శాతం సబ్సిడీపై జీలుగా పచ్చిరొట్ట విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంచినట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి ఏవో బూరెల రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని రైతు గ్రామాల రైతులకు ప్రభుత్వ కేటాయించిన జీలుగా విత్తనాలు 45 క్వింటాలు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. కావలసిన రైతులు వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి పర్మిట్ రాయించుకొని ఆగ్రో సేవా కేంద్రానికి వెళ్లాలని సూచించారు. 30 కిలోల జీలుగా బస్తాకు 2137 రూపాయలు చెల్లించాలని అన్నారు. రైతు ఆధార్ కార్డు పాస్ బుక్ జిరాక్స్ పత్రాలు తప్పనిసరిగా తీసుకురావాలన్నారు. ఈ అవకాశాన్ని మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రాజు, ఆగ్రోస్ నిర్వాహకులు బోయిని మనోహర్, మండల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిటీ భవనం కోసం వినతి



చేర్యాల మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో దివ్యాంగులకు కమ్యూనిటీ భవన ఏర్పాటు కోసం మంగళ వారం రోజున బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు వడ్లకొండ సంజీవులకు వినతిపత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయమైన కోరికకు సంఘీభావం తెలుపుతూ భారతీయ జనతా పార్టీ తరపున భవిష్యత్తులో వారికి ప్రభుత్వ పరంగా రావలసిన అన్ని వసతులకు ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలింగ్ మెంబర్ నర మహేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు ముచ్చంతల సిద్ధారెడ్డి, కిషన్ మోర్చా జిల్లా సెక్రెటరీ ఆవుల అజిత్ కుమార్, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి వ్యాసరేని లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రాధాన్యత కార్యక్రమాల అమలు లో కలెక్టర్ లు కీలక పాత్ర పోషించాలి
# : సీఎం రేవంత్ రెడ్డి



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి.... ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలు లో కలెక్టర్ లు కీలక పాత్ర పోషించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, ధాన్యం కొనుగోలు, వ్యవసాయ శాఖ వంటి పలు అంశాల పై సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామ కృష్ణా రావు హైదరాబాద్ లోని ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.

సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ గతం కంటే దాదాపు 22 లక్షల మెట్రిక్ టన్నులు అధికంగా ధాన్యాన్ని పౌరసరఫరాల శాఖ తక్కువ సమయంలో కొనుగోలు పూర్తి చేయడానికి ముఖ్యమంత్రి అభినందించారు. 90 శాతం పైగా రైతులు ధాన్యాన్ని విక్రయించి సంతోషంగా ఉన్నప్పటికీ తెలంగాణ రాష్ట్రానికి రుతు పవనాలు ముందుగా వచ్చిన కారణంగా కల్లాల వద్ద ధాన్యం తడిసిపోవడంతో కొంత మంది రైతులు ఇబ్బందుల్లో ఉన్నట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చిందని అన్నారు.గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రజా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు 48 గంటల్లో చెల్లింపులు పూర్తి చేశామని అన్నారు. 10 లక్షల 50 వేల మంది రైతుల దగ్గర్నుంచి 64 లక్షల మెట్రిక్ టన్నుల పైగా మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేశామని, ప్రభుత్వం చేసిన మంచి పనిని చెప్పుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.

ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం మెరుగ్గా పనిచేస్తున్నప్పటికీ బలంగా జరుగుతున్నాయని, వీటిని తిప్పికొట్టాల్సిన అవసరం మనందరి పై ఉందని అన్నారు. జిల్లాలో వచ్చే వ్యతిరేక వార్తలలో సత్యాలను ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్ల పై ఉందని అన్నారు. గత 3 సంవత్సరాల ధాన్యం కొనుగోలు వివరాల తో కలెక్టర్ రెగ్యులర్ గా సర్క్యులేట్ చేయాలని సీఎం ఆదేశించారు.జిల్లాలో ఉన్న రైస్ మిల్లులను కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షించాలని, ఎక్కడైనా రైతులకు అన్యాయం చేయాలని మిల్లర్లు చూస్తే వెంటనే యాక్షన్ తీసుకోవాలని సీఎం సూచించారు. అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతులకు ఎకరానికి 10 వేల పరిహారం అందించేందుకు నివేదిక తయారు చేసి ప్రతిపాదనలు పంపాలని ముఖ్యమంత్రి తెలిపారు.

వర్షాలు ముందుగా రావడం వల్ల వ్యవసాయ శాఖ తన ప్రణాళిక లలో మార్పులు చేసుకోవాలని, రైతులకు అవసరమైన విత్తనాలు, యూరియా అందుబాటులో ఉండాలని అన్నారు. విత్తనాల, ఎరువులు అక్రమ స్టాక్ ఉంటే కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. నకిలి విత్తనాల అమ్మే వారి పై పీడీ యాక్ట్ నమోదు చేయాలని అన్నారు.భూ భారతి చట్టం ముందస్తుగా 4 పైలెట్ మండలాలను ఎంపిక చేసుకున్నామని, అనంతరం ప్రతి జిల్లాలో ఒక మండలానికి పైలట్ గా ఎంపిక చేసుకొని రెవెన్యూ సదస్సులు నిర్వహించామని, ప్రజల నుండి వచ్చిన భూ సమస్యల దరఖాస్తులను పరిష్కరించాలని సీఎం తెలిపారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి వ్యవస్థ ప్రజలను భూతం లా పీడించిందని, భూ భారతి చట్టం పేదలకు చుట్టంలా పని చేస్తుందని సీఎం తెలిపారు.పైలెట్ మండలాలో వచ్చిన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని మిగిలిన ప్రాంతాల్లో రెవెన్యూ సదస్సుల నిర్వహణకు కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు. జూన్ 3 నుంచి జూన్ 20 వరకు 3వ విడత భూ భారతి రెవెన్యూ సదస్సులు అన్ని మండలలలో నిర్వహించాలని, దీనికి కార్యాచరణ సిద్దం చేయాలని అన్నారు. రెవెన్యూ సదస్సులలో ప్రజల నుంచి దరఖాస్తుల స్వీకరించడంతో పాటు భూ భారతి చట్టం పై అవగాహన కల్పించాలని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలులో ప్రభుత్వ పనితీరు కనిపిస్తుందని సీఎం అభిప్రాయపడ్డారు. జిల్లా కలెక్టర్ లు పూర్తి స్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు పర్యవేక్షించాలని అన్నారు. మండల స్థాయిలో ధరల నియంత్రణ కమిటీలను కలెక్టర్లు నియమించాలని, మేస్త్రీ చార్జిలు, నిర్మాణ పరికరాల ధరల నియంత్రణ ఉండాలని, అడ్డుగోడలు ధరలతో పేదలను మోసం చేయకుండా జాగ్రత్త వహించాలని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల కోసం లబ్దిదారులకు టోకెన్ జారీ చేసి ఉచితంగా ఇసుక సరఫరా చేయాలని అన్నారు. అక్రమ ఇసుక రవాణాను ఎట్టి పరిస్థితుల్లో ప్రభుత్వం ప్రోత్సహించే ఆస్కారం లేదని, ఇందిరమ్మ ఇండ్ల పేరిట ఇసుక దోపిడీ జర్గకుండా జాగ్రత్త వహించాలని సీఎం సూచించారు. మహిళా సంఘాలు, యువత ద్వారా ఇటుక సెంట్రింగ్ యూనిట్ల తయారీ కేంద్రాల ఏర్పాటు చేయాలని సీఎం తెలిపారు.తక్కువ ధరతో నాణ్యమైన ఇండ్లు నిర్మాణం చేసేందుకు అనేక కొత్త పద్ధతులు, సాంకేతికత వచ్చాయని , వీటిని లబ్ధిదారులకు తెలియజేయాలని సీఎం తెలిపారు. మండల కేంద్రాలు నిర్మిస్తున్న మోడల్ ఇందిరమ్మ ఇండ్లు లబ్దిదారుల పరిశీలించేలా కార్యక్రమాలు రూపొందించాలని సీఎం తెలిపారు.జిల్లా కలెక్టర్లు, ఇంచార్జి మంత్రులు మే 29,30 తేదీలలో క్షేత్రస్థాయిలో పర్యటించి వానాకాలం సాగు ఏర్పాట్లు, నకిలీ విత్తనాలు, ధాన్యం కొనుగోలు, ఇందిరమ్మ ఇండ్ల, భూ భారతి పై రిపోర్టు తయారు చేసి జూన్ 1 నాటికి సమర్పించాలని అన్నారు. జూన్ 2 రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను జిల్లాలో ఘనంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు.డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, ప్రస్తుతం కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని అన్నారు. జిల్లాలో ముందస్తు సాగు జరిగేలా రైతులను ప్రోత్సహించాలని అన్నారు.పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ, మే 26,2025 నాటికి యాసంగి సీజన్ లో ప్రభుత్వం 64 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసిందని, గత సంవత్సరం యాసంగి లో కొనుగోలు చేసిన ధాన్యం కంటే 22 లక్షల మెట్రిక్ టన్నుల అధికంగా కొనుగోలు చేయడం పట్ల మంత్రి అధికారులకు అభినందనలు తెలిపారు.యాసంగి ధాన్యం కొనుగోలు చివరి దశకు చేరుకుందని, అకాల వర్షాల కారణంగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు పెద్ద ఎత్తున ధాన్యం వచ్చే అవకాశం ఉందని, వీటిని పూర్తి స్థాయిలో మద్దతు ధరకు కొనుగోలు చేయాలని మంత్రి తెలిపారు.ధాన్యం రవాణా నిమిత్తం సమస్యలు రాకుండా రవాణా, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో పని చేసి అవసరమైన వాహనాలు అందుబాటులో పెట్టాలని, రైస్ మిల్లర్లు సహకరించని పక్షంలో ఇంటర్మీడియట్ గోదాములకు తరలించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లుల వద్ద ఎక్కడా హామాలీల కొరత రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.రైతులకు ధాన్యం చెల్లింపులు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేసిన 48 గంటల లోగా పూర్తి చేస్తున్నామని అన్నారు. ధాన్యం కొనుగోలు అంశం పై ఎటువంటి వ్యతిరేక వార్తలు వచ్చినప్పటికీ ఆ వార్తను విచారించి అవసరమైన చర్యలు తీసుకోవాలని, తప్పుడు వార్తలు ప్రచారంలో ఉంటే వెంటనే ఖండించాలని మంత్రి ఆదేశించారు.రెవెన్యూ హౌసింగ్ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పైలెట్ ప్రాజెక్టు కింద మండలంలో ఎంపిక చేసిన గ్రామాల్లో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లలో 15 శాతం మాత్రమే నిర్మాణాలు ప్రారంభమయ్యాయని, మిగిలిన ఇండ్ల పనులు వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు.ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి కేటాయించిన 3,500 ఇందిరమ్మ ఇండ్లలో పైలెట్ గ్రామాల్లో మంజూరు చేసిన ఇండ్లు మినహాయించి మిగిలిన ఇండ్లకు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ జరుగుతుందని, ఇప్పటి వరకు లక్షా 30 వేల మంది లబ్ధిదారులను అర్హులుగా ఎంపిక చేసినట్లు రిపోర్ట్ ఉందని మంత్రి తెలిపారు.భూ భారతి చట్టం కింద పైలెట్ మండలాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ప్రజల నుంచి వచ్చిన భూ సమస్యల దరఖాస్తులను పరిష్కరించి జూన్ 2 నాడు పట్టాలు పంపిణీ చేయాలని అన్నారు. అసైన్డ్ భూముల సంబంధించి విక్రయం జరిగిన భూముల సమస్యల పరిష్కారానికి మార్గదర్శకాల ప్రభుత్వం చర్చించి నిర్ణయం తీసుకుంటుందని అన్నారు. ప్రైవేట్ లైసెన్స్ సర్వేయర్లకు జిల్లాల్లో శిక్షణ అందించే కార్యక్రమం ప్రారంభించామని, ఈ ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేయాలని మంత్రి సూచించారు.

వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ మే నెలలోనే వర్షాలు రావడం చాలా సంతోషకరమైన అంశమని అన్నారు.వానాకాలం పంట సాగు వ్యవసాయ శాఖ సన్నద్ధం కావాలని, విత్తనాలు, ఎరువుల కొరత రాకుండా కలెక్టర్ లు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ప్రతి జిల్లాలో టాస్క్ ఫోర్స్ కలెక్టర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి విత్తనాల విక్రయం పర్యవేక్షించాలని, ఎక్కడా నకిలీ విత్తనాలు అమ్మకం జర్గవద్దని అన్నారు.ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు మాట్లాడుతూ రుతుపవనాలు వస్తున్న నేపథ్యంలో పెండింగ్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు.వానాకాలం పంట సాగు కోసం రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు అందుబాటులో పెట్టాలని, అకాల వర్షాల నుంచి రైతులను కాపాడేందుకు ముందస్తు సాగు ప్రోత్సహించాలని అన్నారు.జిల్లా నుండి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) చంద్రశేఖర్, (రెవెన్యూ) మాధురి, డి ఆర్ ఓ పద్మజ రాణి, జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, డీఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ జ్యోతి, పిడి హౌసింగ్ చలపతి రావు, జిల్లా పంచాయతీ శాఖ అధికారి సాయి బాబా, పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ అంబాదాస్ రాజేశ్వర్, డిఎస్ఓ, ఆర్ డి ఓ లు రవీంధర్ రెడ్డి, రాం రెడ్డి,అశోక చక్రవర్తి, పాండు, తదితరులు పాల్గొన్నరు.

## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు



కొహెడ మేజర్ న్యూస్: మండలంలోని పలు విత్తన డీలర్ల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి సతీష్,ఎస్సై అభిలాష్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వారు విత్తనాలను రికార్డ్ లను పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మట్లాడుతూ ఈ వానకాలం సీజన్లో కొహెడ మండలంలోనీ రైతుల%శీ%దరికి కావాల్సిన అన్ని రకాల పంటల నాణ్యమైన విత్తనాల్ని అందుబాటులో ఉంచాలని తెలిపారు.నకిలీ విత్తనాలను ఎట్టి పరిస్థితులలో అమ్మవద్ధని హెచ్చరించారు.ప్రతి విత్తన డీలరు విత్తన స్టాక్ రిజిస్టర్లను,ధరల పట్టికలను నిర్వహించాలని తెలిపారు.అదేవిధంగా రైతులు కూడా లైసెన్స్డ్ డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలను కొనుగోలు చేసి రసీదు పొందాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో విత్తన డీలర్లు పాల్గొన్నారు.

## కెసిఆర్ కూతురు జూన్ 2 తేదీన కొత్త పార్టీ హాట్ కామెంట్
### - దయ్యాల మధ్య 10 ఏళ్ల రాజకీయం ఎలా చేశావు
### : మెదక్ పార్లమెంటు సభ్యుడు రఘునందన్ రావు



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మండలం వెంకటయ్య పల్లి గ్రామంలో మంగళవారం నూతన పోస్ట్ ఆఫీస్ ప్రారంభించిన తర్వాత విలేకరులతో మాట్లాడుతూ పార్టీ పెట్టిన తర్వాత అక్క షర్మిల చేసినట్లు కవిత కూడా పాదయాత్ర చేస్తుందని, దయ్యాల మధ్య పది సంవత్సరాలు రాజకీయం ఎలా చేశావంటూ ఉన్నావని అప్పుడు గుర్తు రాని దయ్యాలు మధ్యవర్తులు ఎందుకని నేరుగా తండ్రిని కలిసి మాట్లాడుకోవచ్చు కదా ఇదొక డ్రామా లాగా కనిపిస్తుందని ఆయన విమర్శించారు, మెదక్ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. తండ్రి కూతుళ్ళ మధ్య మధ్యవర్తులు ఎందుకని నేరుగా తండ్రిని కలిసి మాట్లాడవచ్చునని చెబుతూ ఇది ఒక డ్రామా లాగా ఉందని విమర్శించారు. జూన్ రెండున తెలంగాణ పార్టీ ఆవిర్భావ దినోత్సవం నాడు బిడ్డతో కేసీఆర్ కొత్త పార్టీ పెట్టిస్తున్నాడని తండ్రి కూతుర్ల మధ్య మధ్యవర్తులు ఎందుకు, గెలిచినప్పుడు దేవుడు ఇప్పుడు దయ్య మయ్యాడని దయ్యాల వద్ద 10 ఏళ్ల రాజకీయం ఎలా చేశావు అంటూ కవితపై రఘునందన్ రావు విమర్శించారు. మంగళవారం నాడు తూప్రాన్ మండలం వెంకటయ్య పల్లి లో పోస్ట్ ఆఫీస్ ప్రారంభోత్సవంలో ఎంపీ రఘునందన్ రావు పాల్గొన్నారు. మొదటగా తూప్రాన్ చేరుకున్న ఎంపీ రఘునందన్ మాంకాలమ్మ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వెంకటయ్య పల్లి లో పోస్ట్ ఆఫీస్ కార్యాలయం ప్రారంభించి ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడారు రాష్ట్రంలో హాట్ టాపిక్ గా ఉన్న కవిత లేక విషయంపై స్పందించి తీవ్ర గాటు వ్యాఖ్యలు చేశాడు. కెసిఆర్ బిడ్డతో కొత్త పార్టీ పెట్టిస్తున్నాడని అనంతరం కవిత పాదయాత్ర కూడా చేస్తుందని మరో షర్మిల అయితుందని రఘునందన్ రావు ఆరోపించాడు. దయ్యాల పార్టీలో 10 ఏళ్ల రాజకీయం ఎలా చేశారంటూ నిలదీశారు. మహిళ ఎంపిక ఉన్నప్పుడు మంత్రివర్గంలో మహిళలకు అవకాశం ఇవ్వాలని ఒక్క మాట మాట్లాడలేదని సామాజిక ప్రజలకు న్యాయం చేయాలని ఎప్పుడూ అడగలేదని అలాంటిది ఇప్పుడు కొత్త పార్టీతో ప్రజలులకు వెళ్లి ఆదర్శంగా ఉండాలని విమర్శించారు సొంతం తండ్రి కూతురు మధ్య మధ్యవర్తులు ఎందుకు అంత దూరం వెళ్లాల్సిన అవసరం ఏమొచ్చిందో అని ఎద్దేవా చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు మల్లేష్ గౌడ్ జిల్లా నాయకులు నత్తి మల్లేష్ మండల పార్టీ అధ్యక్షులు పోశయ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

## - వరిధాన్యం తేమశాతం రాగానే వెంటనే లోడ్ చేసేందుకు చర్యలు తీసుకోవాలి

### - అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ మను చౌదరి



గజ్వేల్, మేజర్ న్యూస్ : సిద్ధిపేట జిల్లా కుకునూరు పల్లి మండలం తిప్పారం గ్రామం లో మంగళవారం వరిధాన్య కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఇప్పటివరకు 9000 క్వింటాళ్ల వరిధాన్యం కొనుగోలు చేసినట్టు లోడ్ చేసిన ధాన్యాన్ని దుద్దెడ - వరలక్ష్మి రైస్ మిల్లులో దిగుమతి చేస్తున్నట్లు సెంటర్ ఇన్చార్జి కలెక్టర్ కు తెలిపారు. అకాల వర్షాల బారిన ధాన్యం తడవకుండా టార్పాలిన్ సీట్లు ఎక్కువ మొత్తంలో ఉంచుకోవాలని మిగిలిన ధాన్యాన్నీ సైతం తేమశాతం రాగానే వెంటనే లోడ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం గజ్వేల్ మండలంలోని సింగాటం గ్రామంలో గల వరి ధాన్య కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఇప్పటివరకు 12,342 క్వింటాల్ వరిధాన్యం కొనుగోలు చేసి వద్దేపల్లి - శివసాయి బాలాజీ మిల్ లో దిగుమతి చేసినట్టు సెంటర్ ఇన్చార్జిలు కలెక్టర్ కి తెలిపారు. కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, సివిల్ సప్లై డిఎం ప్రవీణ్, అడిషనల్ డిఆర్డి ఓ మధుసూదన్, ఆయా మండల తాసిల్దార్ లు సుజాత, శ్రవణ్ తదితరులు ఉన్నారు.



## సైనిక్ స్కూల్లో దారుణం

**- ఫీజు కట్టనందుకు పరీక్షలు రాయనివ్వని యాజమాన్యం - సీబీఎస్ఈ పర్మిషన్ లేదు**

**- ఆలస్యంగా వెలుగులోకి - చర్యలు తీసుకుంటాం ఎంఈఓ ఉదయ భాస్కర్ రెడ్డి**

ములుగు మేజర్ న్యూస్ : వెరిటాస్ సైనిక్ స్కూల్లో దారుణం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది ఈ ఘటనపై స్పందించిన ఎంఈఓ ఉదయ భాస్కర్ రెడ్డి సైనిక్ స్కూల్ పై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

గత సంవత్సరం ములుగు మండలం లక్ష్మక్క పల్లి పరిధిలో వెరిటాస్ సైనిక్ స్కూల్ ప్రారంభించారు ఈ స్కూల్లో గత సంవత్సరం అర్ధరాత్రి అబ్బాయిని బయటికి పంపించిన ఘటన మరవకముందే స్కూల్ ఫీజు కట్టలేదని 8వ తరగతి చదివే అబ్బాయిని స్కూలుకు రానివ్వకపోగా పరీక్షలు కూడా రాయనివ్వలేదు. ఈ విషయమై విద్యార్థి తల్లిదండ్రులు మీడియాను ఆశ్రయించారు. గత సంవత్సరం గజ్వేల్ కి చెందిన అబ్బాయి సైనిక్ స్కూల్లో జాయిన్ చేశారు .కొంత మొత్తం చెల్లించిన వెంటనే పాటశాలకు విధ్యార్థి వెళ్తున్నాడు కాగా కొన్ని రోజుల తర్వాత మిగతా ఫీజు చెల్లించాలని పాఠశాల నుండి ఒత్తిడి తేవడంతో కొంత సమయం కావాలని పాఠశాల యాజమాన్యానికి తెలిపాడు. అయితే వారు వారి మాటకు సరే అంటూ బస్సులో నుండి తన కుమారుడు దింపి వేశారు .యజమాన్యానికి ఎంత బ్రతిమలాడినా కూడా వారు మా స్కూలుకు రానివ్వమని తెగేసి చెప్పారు.అంతేకాకుండా పరీక్షలు కూడా రాయనివ్వలేదు. ఇలాంటి స్కూల్లో విద్యార్థులకు ఎటువంటి రక్షణ ఉండదని వారు కేవలం డబ్బు కోసమే స్కూలు నడిపిస్తున్నారని అన్ని నకిలీ వాగ్దానం చేస్తున్నారని ఆయన అన్నారు. అడ్మిషన్ సమయంలో మీ పిల్లలని సైనికుల్ లాగా తయారు చేస్తామని అంటూ ఫేక్ ప్రామిస్లు చేస్తున్నారని అంటున్నారు. హాస్టల్లో ఉన్న వారికి కూడా సరైన భోజనం పెట్టడం లేదని అందులో ఉన్న విద్యార్థులు కూడా కొంతమంది బయటికి వెళ్లారని సమాచారం. వీరు విద్యార్థుల ఎటువంటి బాధ్యత లేదని ఇప్పుడు చదివే విద్యార్థులను కూడా మధ్యలో పంపించి వేస్తే ఎవరు బాధ్యులని వారంటున్నారు.ఎంఈఓ కు కూడా ఫిర్యాదు చేశామని ఇటువంటి స్కూల్ పై చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఎంఈఓ ఉదయ భాస్కర్ రెడ్డి సైనిక్ స్కూల్ పై చర్యలు తీసుకుంటామని ఉదయ భాస్కర్ రెడ్డి తెలిపారు. ఏది ఏమైనా పరీక్షలు అడ్డుకునే హక్కు ఎవరికీ లేదని అలా అడ్డుకున్న వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఎంఈఓ అన్నారు

# లక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే

పటాన్ చేరు మేజర్ న్యూస్: యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామిని మంగళవారం ఉదయం పటాన్చెరువు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి దర్శించుకున్నారు.. ఆలయ అధికారులు ప్రత్యేక ంగా ఆహ్వానం పలికారు. తాజా మాజీ ప్రజా ప్రతినిధులతో కలిసి లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ... లక్ష్మీనరసింహస్వామి వారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు.. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని తాజా మాజీ ప్రజా ప్రతినిధులు సీనియర్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# వెంకటాయపల్లిలో నూతన కొలు పోస్ట్ ఆఫీస్ ప్రారంభోత్సవం

## - పాల్గొన్న ఎంపీ మాధవనేని రఘునందన్ రావు

తూప్రాన్, మేజర్ న్యూస్ : తూప్రాన్ లోని శ్రీశ్రీశ్రీ ఉజ్జయిని మహాకాళీ దేవాలయం లో మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కిష్టాపూర్ గ్రామంలోని పోచమ్మ గుడి వద్ద ఆయనకు కిష్టాపూర్ ప్రజలు ఘనస్వాగతం పలికారు. అనంతరం వెంకటాయపల్లి లో నూతనంగా ఏర్పాటు చేసిన బ్రాంచ్ పోస్టాఫీసును ఎంపీ రఘునందన్ రావు రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ వెంకటాయిపల్లి లో పోస్టాఫీస్ ఏర్పాటు చేయాలని తాజా మాజీ సర్పంచ్ లంబ వెంకటమ్మ కుమారుడు లంబ రమేష్ యాదవ్ ప్రజలు కోరగా పోస్ట్ ఆఫీసులను మంజూరు చేయడం జరిగిందన్నారు. పోస్ట్ ఆఫీస్ లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేద ప్రజల అవసర నిమిత్తం అనేక స్కీములను కల్పించారన్నారు. ముఖ్యంగా ఆడపిల్లలకు సుకన్యా యోజన, పి ఎం జె వై, రెండు రూపాయల స్కీము ఇలా అనేక ఆసక్తికర పథకాలను ప్రవేశపెట్టాడని పేర్కొన్నారు. వాటిని పల్లెటూరి ప్రజలు సద్వినియోగ పర్చు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలోఈ ఉమ్మడి జిల్లా సూపరిండెంట్ శ్రీహరి, ఎమ్మార్వో శ్రీనివాస్, ఎంపీడీవో శేషాద్రి, పలు అధికారులు మెదక్ జిల్లా బిజెపి ప్రెసిడెంట్ వాల్దాస్ మల్లేష్ గౌడ్,



మాజీ ప్రెసిడెంట్ శ్రీనివాస్, గజ్వేల్ ఇన్చార్జి సాయి, సర్పంచ్ ల ఫోరం తాజా మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నత్తి మల్లేష్ ముదిరాజ్, మాజీ కౌన్సిలర్ నర్సోజి, కంటాయపాలెం వేణుగోపాల్, తాటి విట్టల్, మున్సిపల్ ప్రెసిడెంట్ జానకి రాం గౌడ్, లంబ రమేష్, మండల పార్టీ అధ్యక్షులు పిట్ల పోచయ్య, మధుసూదన్ రెడ్డి, సంఖ్య యాదగిరి, నరసింహ రెడ్డి, మధు, శ్రీనివాస్, గట్టు అమర్ గుప్త, మనోహర బాద్ ఆయిలయ్య యాదవ్, పలువురు బీజేపీ శ్రేణులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో యోగాపై అవగాహన కార్యక్రమం





రామాయంపేట మేజర్ న్యూస్ : రామాయంపేట మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం నాడు ఆయుష్ శాఖ యోగ శిక్షకులు మద్దెల భరత్ ఆధ్వర్యంలో యోగ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. యోగాలోని విభాగాలు, ప్రాణాయామం, ధ్యానం, సూక్ష్మయోగ వంటి అంశాలపై వివరించడం జరిగింది. యోగ చేయడం వల్ల కలిగే ఉపయోగాలను తెలియజేసి తద్వారా ప్రజలకు యోగాను మరింత చేరువయ్యే విధంగా ప్రణాళికలు చేయాలని సూచించడం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ పి.దేవేందర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ యోగా చేయడంతో పాటు తమ దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ శ్రీనివాస్, వార్డ్ ఆఫీసర్లు, వాలంటీర్లు, మెప్మా ఆర్పీలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## విద్యార్థినికి రూ.10 వేల ప్రోత్సాహక నగదందజేత



బెజ్జంకి,మేజర్ న్యూస్: మండల పరిధిలోని కల్లేపల్లి ప్రభుత్వఉన్నత పాఠశాలలో పదిలో ఉత్తమ ఉత్తీర్ణత సాధించి పాఠశాలలో మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థిని తాళ్లపల్లి దీప్తికి వైద్యుడు అశోక్ రెడ్డి ప్రోత్సాహకంగా రూ. 10వేల నగదును మంగళవారం ఆస్పత్రి యందు అందజేశారు.గ్రామంలోని విద్యార్థులందరూ ఉత్తమ ఉత్తీర్ణత సాధించి గ్రామానికి పేరుప్రఖ్యాతలు తీసుకురావాలని వైద్యుడు అశోక్ రెడ్డి తెలిపారు.

## లింగంపల్లి గురుకుల పాఠశాలలో

### అతిథి అధ్యాపకులకు దరఖాస్తులు ఆహ్వానం

మునిపల్లి సూర్య మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం లింగంపల్లి గ్రామంలోని తెలంగాణ గురుకుల పాఠశాల, కళాశాలలో విద్యాబోధనకు అతిథి అధ్యాపకుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు ప్రిన్సిపల్ సురభిచైతన్య తెలిపారు. తెలుగు 2,హిందీ -1,ఇంగ్లీష్ 2 మ్యాథ్స్-3,బయోసైన్స్ -1 ఫిజికల్ సైన్స్-1, సోషల్ స్టడీస్-1 స్కూల్ లో భోధనకు మాథ్స్-1 ఫిజిక్స్ -1 కెమిస్ట్రీ -1 బోటనీ-1 జువాలజీ- 1 పోస్టులు కాలేజ్ భోధనకు ఖాళీగా ఉన్నాయి. 5%ష్ట్ర% నుంచి ఇంటర్ వరకు ఇంగ్లీష్ మీడియంలో బోధనకు మే 31వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# దివంగత ప్రధాని జవహర్ లాల్ సేవలు చిరస్మరణీయం

**- నవ భారతావనికి దృఢమైన పునాది వేసిన నెహ్రూ - కాంగ్రెస్ చరిత్ర చెరిపివేయాలని చూస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ**

**- సైన్యం బలమైన ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీస్తున్న బిజెపి సర్కార్ : గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్**



గజ్వేల్ మేజర్ న్యూస్ : దేశాభివృద్ధిలో దివంగత ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ సేవలు చిరస్మరణీయం కాగా, నవ భారతావనికి దృఢమైన పునాది వేసిన ఆయన అడుగుజాడల్లో యువత ముందుకు సాగాలని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సర్దార్ ఖాన్ పేర్కొన్నారు. దిగంగత ప్రధాని జవహర్ లాల్ వర్ధంతి సందర్భంగా గజ్వేల్ లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్దార్ ఖాన్ మాట్లాడుతూ కాంగ్రెస్ చరిత్ర చెరిపివేయాలని చూస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ పాకిస్తాన్ పై యుద్ధం విరమింపజేసి భారత సైన్యం బలమైన ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసినట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా దేశం కోసం ప్రాణాలర్పించిన గాంధీల కుటుంబ చరిత్రను కించపరిచేలా ప్రచారం చేస్తున్న బిజెపి నేతలు పూజ్య బాపూజీ మహాత్మగాంధీని చంపిన వారు గాడ్సే వారసులని ఎద్దేవా చేశారు. స్వాతంత్ర్య ఉద్యమంతో సంబంధంలేని నరేంద్ర మోడీ, అమిత్ షా వంటి నేతలు దేశంలో కులాలు, మతాలు, ప్రాంతాలు, వర్గాలుగా విభజించి ప్రజల మధ్య చిచ్చు పెడుతున్నట్లు విమర్శించారు. అయితే దేశాన్ని అన్ని రంగాల్లో తీర్చిదిద్దిన ఘనత కాంగ్రెస్ కు దక్కుతుండగా, దేశాన్ని దివాలా తీయించి అప్పుల ఊబిలోకి నెట్టుతున్న బిజెపి అంబానీ ఆదానిలా కొమ్ము కాస్తూ రూ లక్షల కోట్లు కట్టబెడుతున్నట్లు తెలిపారు. అయితే పదహారేళ్లపాటు ప్రధానిగా పనిచేసిన నెహ్రూ నూతన సాంకేతికతను అందుబాటులోకి తేగా, ఆధునిక భారత్ గా తీర్చిదిద్ది అంతర్జాతీయ స్థాయిలో దేశానికి ఖ్యాతిని తెచ్చి పెట్టినట్లు గుర్తు చేశారు. వ్యవసాయం, పరిశ్రమల స్థాపన, విద్య, ఆరోగ్యం వంటి రంగాలకు ప్రాధాన్యత ఇచ్చి ప్రోత్సహించినట్లు చెప్పారు. పేదరిక నిర్మూలన లక్ష్యంగా ప్రణాళికలు రచించి ప్రతి ఒక్కరి కి అభివృద్ధి ఫలాలను అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి, ప్రధాని జవహర్లాల్ నెహ్రూ కు దక్కుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మొనగారి రాజు, ప్రధాన కార్యదర్శి నక్క రాములు యువజన కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు ఆజార్ గాడేపల్లి శీను, నంగునూరు సత్యనారాయణ, దప్పు గణేష్ కన్నా యాదవ్ ఊడెం శ్రీనివాస్ రెడ్డి గుంటూరు లక్ష్మణ్, శివుడు జహీర్ దాతర్ పల్లి లక్ష్మణ్ గుంటుకు మహేష్ రమేష్ అరుణ్ బాలు సురేష్. నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని బచ్చురాజు పల్లి గ్రామానికి చెందిన దుర్గోల్ల అనిత,కు మెదక్ ఎంపీ రఘునందన్ రావు సహకారంతో 43 వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కును మంగళవారం బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు చంద్రశేఖర్ చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందించారు.ఈ కార్యక్రమంలో బిజెపి ప్రధాన కార్యదర్శి నరేష్ మహంకాళి, దుర్గోల్ల లింగం,లింగం, మహేష్,రామచెంద్రం, చిమ్మనమైనస్వామి,రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమార్కుల గుండెల్లో సింహ స్వప్నం 'మధుకర్‌రెడ్డి'

**- పేద రైతులు ఆప్యాయంగా పిలుచునే పేరు మధుసార్ - ఉత్తమ సేవలకు జిల్లా స్థాయి అవార్డులు - అందోలు అభివృద్ధిలో కీలక భాగస్వామి**



అందోల్ మేజర్ న్యూస్: జిల్లాలో ఏ మండలంలో పెండింగ్ ఫైళ్లు పేరుకుపోతాయో ఎక్కడ రైతులు తమ ఇబ్బందులు, సమస్యలు పరిష్కారం కాకుండా ఉంటాయో అక్కడ డిప్యూటీ తహసీల్దార్ మధుకర్ రెడ్డి ప్రత్యక్షమవుతాడు. సాక్షాత్తు జిల్లా ఉన్నత అధికారులే అతడికి ఆయా ప్రాంతాల్లో పోస్టింగ్‌లు ఇచ్చి సమస్యలు పరిష్కారం అయ్యేలా చూస్తారు. పేద ప్రజలు, రైతులు మాత్రం ఆయనను ఆప్యాయంగా 'మధుసార్' అని పిలుచుకుంటారు. గత ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణితో రైతుల ఇబ్బందులు అంతా ఇంతా కాదు. ఒకరి పేరు మీద ఉన్న భూమి ఇతరుల ఖాతాలోకి, తనకు తెలియకుండానే ఉన్న కొద్ది భూమిని కూడా ఇతరులు కాజేసే ప్రయత్నాలు, పేర్లు సరిచేసుకోవడం, ఫౌతీ పేరుతో భూములను కాజేయాలనుకున్న వారి పట్ల సింహస్వప్నంగా పేరు తెచ్చుకున్నాడు. తప్పుడు ధృవీకరణ పత్రాలతో భూములను కాజేయాలనుకున్న అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించారు. అందోలు రెవెన్యూ వ్యవస్థలో ఎంతో మంది రెవెన్యూ శాఖలోని డిప్యూటీ తహసీల్దారు పోస్టుల్లో పనిచేసి వెళ్లారు. ఆ పోస్టుల్లో ఎవరు పనిచేస్తున్నారు..ఆయన పేరు కూడా ప్రజలకు, రైతులకు తెలిసేది కాదు. కేవలం భూముల సమస్యలే కాదు విద్యార్థులకు అవసరమైన కుల, ఆదాయ, నివాస ధృవపత్రాలను కూడా వారు కోరుకున్న సమయంలోనే అందించి వారి హృదయాలను కూడా దోచుకున్న వ్యక్తి ఆయన. రెండేళ్ల క్రితం అందోలు మండలంలో పేరుకుపోయిన ఫైళ్లను పరిష్కరించి పెండింగ్ లేకుండా చేసి జిల్లా అధికారుల మన్ననలతో పాటు పలు సేవలకు గుర్తింపునకు గాను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పలుసార్లు ఉత్తమ అధికారిగా కూడా ప్రశంసలు అందుకున్నాడు. అందోలు అభివృద్ధిలో కీలక భాగస్వామ్యం

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారుగా ఏడాదిన్నర కావస్తుండగా, అందోలు నియోజకవర్గ కేంద్రంలో స్థానిక శాసనసభ్యుడు, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మంత్రి దామోదర్ రాజనర్సింహ నేతృత్వంలో జరుగుతున్న కోట్ల రూపాయల అభివృద్ధిలో డిప్యూటీ తహసీల్దారు సైతం కీలక వ్యక్తి అయ్యాడన్నది నిజం. రాష్ట్రంలోనే అందోలు నియోజకవర్గం అభివృద్ధిలో మొదటి స్థానంలో ఉన్నట్లు ఇంటలీజెన్స్ అధికారులు చెబుతున్న విషయం విధితమే. అందోలులో 150 పడకల ఆసుపత్రులు, నర్సింగ్ కళాశాల నిర్మాణం, అజ్జమర్రి రోడ్డు, బ్రిడ్జి నిర్మాణం, బి ఫార్మసీ కోర్సునకు భూమి కెటాయింపు, అందోలు వద్ద 33/11 కేవీ సబ్‌స్టేషన్ నిర్మాణం, వివేకానంద విగ్రహం వద్ద పార్కు నిర్మాణం, నవోదయ పాఠశాల నిర్మాణానికి అవసరమైన స్థలం ఇలా అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన స్థల కెటాయింపు, సర్వేల్లో కీలక భూమికను డిప్యూటీ తహసీల్దారు ముఖ్య భూమికను పోషిస్తున్నాడు, ఆర్డీఓ, స్థానిక తహసీల్దారుల పర్యవేక్షణలోనే ఆయన తన భాధ్యతలను నెరవేరుస్తున్నా మధుకర్‌రెడ్డి లేనిదే పనులు ముందుకు సాగడంలేదన్నది తెలిసిందే. మంత్రి దామోదర రాజనర్సింహ సైతం ఆయనను ముద్దుగా మధు అంటూ పది మందిలో సంభోదించడం మనం చూసాం.

చల్లగుండాలి సారూ నీవు....

ఉన్న నాలుగు గుంటలను కూడా దక్కకుండా చేసి పేద రైతుల మట్టి కొట్టాలన్న సంఘటనల్లో వారి ఆపద్బాంధవుడిగా నిలిచి పేద మహిళా రైతులు, వృద్ధ రైతుల ఆశీర్వాదాలు ఎన్నో సార్లు పొందిన వ్యక్తి మధుకర్‌రెడ్డి. అందరి ముందే కార్యాలయాల్లో నీవు పదికాలాల పాటు సల్లగుండాలి సారూ...అంటూ దీవెనలు బహిరంగంగా పొందిన సందర్భాలు అనేకమనే చెప్పవచ్చు. తమ భూములు మిస్సింగ్ అయిన సమయంలో వాటి పరిష్కార మార్గాలు చూపి తిరిగి వారికే దక్కేలా చేసిన ఉదాహరణలు ఎన్నో ఉన్నాయి. తమకు జరిగిన ఉపకారానికి రైతులు చేతులెత్తి మొక్కిన సంఘటనలు ఉన్నాయి.

సమర్థవంతంగా ఎన్నికల నిర్వాహణ

కేవలం రెవెన్యూ సమస్యల పరిష్కారమే కాదు. తనకు అప్పగించిన అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల నిర్వాహణ బాధ్యతలను కూడా నిర్వహించి జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారుల మన్ననలను కూడా పొందిన సందర్భాలున్నాయి. 2023 అసెంబ్లీ ఎన్నికలు, 2024లో జరిగిన ఎంపీ ఎన్నికలను సమర్థవంతంగా నియోజకవర్గంలో నిర్వహించాడు. పోలింగ్ సిబ్బందికి, ఎన్నికల ఏర్పాట్లలో ఎలాంటి పొరబాట్లు జరగకుండా ఎన్నికల రిటర్నింగ్ అధికారుల ఆదేశాలు, పర్యవేక్షణలో ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాడనే చెప్పవచ్చు. అందోలు, పుల్కల్ మండలాల ఇంచార్జి తహసీల్దారుగా కూడా భాధ్యతలను నిర్వహించి మన్ననలు పొందాడు.

## పేటలో బి ఆర్ ఎస్ మాజీ సర్పంచ్ ల అరెస్ట్..



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : పెండింగ్ బిల్లు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినందుకు పెద్ద శంకరంపేట లో మండల పరిధిలోని మాజీ బి ఆర్ ఎస్ సర్పంచ్ లను మంగళవారం పోలీసులు అరెస్టు చేశారు. పెండింగ్ బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేస్తూ చలో హైదరాబాద్ వెళ్తున్న మాజీ సర్పంచులను పోలీసులు అరెస్ట్ చేశారు.. ఈ సందర్భంగా బి.ఆర్.ఎస్ మాజీ సర్పంచులు మాట్లాడుతూ తాము సర్పంచ్ గా ఉన్న కాలంలో గ్రామాలలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను ప్రభుత్వం వెంటనే తమకు అందజేయాలని పేర్కొన్నారు.. మండల పరిధిలోని ఉత్తలూరు బద్దారం వీరోజిపల్లి మాడి చెట్ పల్లి.. గ్రామాలకు చెందిన మాజీ సర్పంచులు శంకర్ గౌడ్ విట్టల్ గౌడ్ రవీందర్ అశోక్ తదితరులను పోలీసులు అరెస్టు చేశారు.

## పెద్ద శంకరంపేట ఇన్చార్జ్ ఎంపీడీవోగా షాకీర్ అలీ

పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : పెద్ద శంకరంపేట మండల ఇన్చార్జ్ ఎంపీడీవోగా మంగళవారం షాకీర్ అలీ నియమితులయ్యారు.. పేట



ఎంపీడీవో కార్యాలయంలో సూపరిండెంట్ గా విధులు నిర్వహిస్తున్న షాకీర్ అలీని ఇంచార్జ్ ఎంపీడీవోగా అదనపు బాధ్యతలు అప్పగించారు.. దీంతో ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు శాలువాతో సన్మానించారు.. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు వెంకట రాములు.. ఎండి పాషా తదితరులు పాల్గొన్నారు.

## బీటీ రోడ్డు పనులకు కొలతలు నిర్వహించిన పంచాయతీరాజ్ డిఈ పాండురంగారెడ్డి

రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రం నుండి చిన్న నిజాంపేట గ్రామం వరకు 2.2 కిలోమీటర్ల మేర 2 కోట్ల వ్యయంతో బీటీ



రోడ్డు నిర్మాణ పనులకు మంజూరు కాగా మంగళవారం పంచాయతీరాజ్ డిఈఈ పాండు రంగారెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ శరత్, లు రోడ్డును పరిశీలించి కొలతలు చేపట్టారు.త్వరలోనే బీటీ రోడ్డు పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, జిట్టి మారుతి,జిట్టి రమేష్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మోహన్ నాయక్



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని బచ్చురాజ్ పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు నరేందర్,తండ్రి మంగ్య నాయక్, మంగళవారం అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న లీలా గ్రూప్ చైర్మన్ మోహన్ నాయక్, నరేందర్ కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. అనంతరం అంత్యక్రియలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉస్మానియా ఆసుపత్రిలో రోగుల తాగునీటికోసం

# ఆర్వో ప్లాంట్లను ప్రారంభించిన సూపరింటెండెంట్ డా. రాకేష్ సహాయ్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః వివిధ వ్యాధులతో బాధపడుతున్న రోగులు వైద్యంకోసం ఉస్మానియా ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగుల సహాయకుల సౌకర్యార్థం దాతల సహకారంతో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రాకేష్ సహాయ్ లాంఛనంగా నూతనంగా తాగునీటి ఆర్.ఓ. ప్లాంట్లను ప్రారంభించారు. దివీస్ లాబోరేటరీస్ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ (సి.ఎస్.ఆర్.) పథకంకింద రోగుల సౌకర్యార్థం తాగునీటి ఆర్.ఓ. ప్లాంట్లను ఏర్పాటు చేశారు. అనంతరం ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రాకేష్ సహాయ్ మాట్లాడుతూ ఆసుపత్రికివచ్చే రోగుల సహాయకులకు స్వచ్ఛమైన తాగునీరును 24 గంటలపాటు అందుబాటులో ఉంటుందని, ఆసుపత్రి ప్రాంగణంలోని ఓ.టి.కాంప్లెక్స్, మార్చురీ,ఎన్.పి.ఆర బ్లాక్,నర్సింగ్ స్కూల్ సమీపంలో జనరల్ పేషంట్స్ ఏరియా,టి.బి. క్లినిక్ .జనరల్ పబ్లిక్ ఏరియా,ఓ.పి. భవనం 2వ అంతస్తు,కులీ కుతుబ్‌షా భవనంవద్ద ఆర్వో ప్లాంట్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.వీటి నిర్వహణ బాధ్యతనుకూడా సంస్థ యాజమాన్యమే చూసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి డిప్యూటీ సివిల్ సర్జన్ ఆర్.ఎం.ఓ.లు డా. శంకర్,ఆర్.ఎం.ఓలు డా. జి. విజయ్‌భాస్కర్,డా. రఫీ,డా.వి జయ్‌కుమార్ యాదవ్,డా. జాఫర్ హాష్మి,డా. మునావర్, డా. అనూష,నర్సింగ్ స్కూల్ ప్రిన్సిపల్ మంజులతతో పాటుసూపరింటెండెంట్ పేషీ సిబ్బంది,కులకర్ణి,వేణుగోపాల్, శారద తది తరులు పాల్గొన్నారు.

# నేను సైతం సమాజ సేవలో కర్పూరి ఠాకూర్ సామాజిక సేవా సమితి

- వృత్తి క్షౌరశాల - ప్రవృత్తి సమాజ సేవ
- ప్రజా సేవే పరమావధిగా అశ్విని ఆంజనేయులు
- ఉచిత వైద్య శిబిరాలు, అన్నదానాలు, ప్రతి మంగళవారం ఉచిత హెయిర్ కటింగ్ శిబిరాలు
- ప్రముఖులచే అవార్డులు, పురస్కారాలు అందుకున్న ఆంజనేయులు
- సామాజిక సేవతో మానసిక సంతృప్తి అంటున్న అశ్విని ఆంజనేయులు








వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃమనలో చాలా మందికి సామాజిక సేవ చేయాలనే తపన ఉంటుంది. కానీ వివిధ కారణాల రీత్యా నగరాలలో ఉండే యాంత్రిక ఈవన ప్రభావం వల్ల ఏమీ చేయలేక పోయామని బాధపడుతుంటారు. మరి కొందరిలో అది కార్యరూపం దాలుస్తుంది. ఆర్థిక సంబంధాలతో ముడిపడిన మనిషిగా కాకుండా మానవతా దృక్పదం కలిగిన వ్యక్తిగా సమాజ సేవే లక్ష్యంగా తన సత్తాను చాటుతూ ముందుకు సాగుతోంది. కుల వృత్తి చేసుకుంటూ ఒక సదాశయం కోసం ఆవిర్భవించిన సామాజిక సంస్థే కర్పూరి ఠాకూర్ సమాజిక సేవా సమితి తన మారు మూల ప్రాంతాలీతో పాటు పట్టణ, జంటనగరాలలో సైతం తన సేవలను విస్తరిస్తూ పలువురు ప్రముఖుల ప్రశంసలు పొందతుంది. సమైక్యతతో పాటు, పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతూ ఓ ప్రత్యేకతను చాటుతూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నాడు అశ్విని ఆంజనేయులు. మధ్యతరగతి కుటుంబం అయినా కూడా తోచినంత గా సమాజ సేవ చేయాలనే తపన మానవ సేవయే మాధవ సేవగా భావించి వివిధ సామాజిక సేవలకు శ్రీకారం చుట్టారు. సరూర్‌నగర్ మండలం చైతన్యనగర్ కాలనీకి చెందిన అశ్విని ఆంజనేయులు. స్వస్థలం మహబూబ్‌నగర్ జిల్లా హన్వాడ మండలం పెద్ద దర్పల్లి, తల్లిదండ్రులు వాయిద్య కళాకారుడు అయిన అశ్విని నర్సయ్య,ఆశమ్మల కనిష్ట పుత్రుడు అశ్విని. వనస్థలిపురంలో క్షౌరశాలను నిర్వహిస్తున్నాడు. కుల వృత్తి చేసుకుంటూనే వీలు దొరికనపడుడల్లా ప్రజాసేవలో పాల్గొంటున్నారు. సమాజంలోని రుగ్మతలను రూపు మాపేందుకు నడుం బిగించింది. 2011లో వచ్చిన సందర్భం ఓ వ్యక్తిని ఆలోచింపచేసింది. ఆ వ్యక్తి ఆశ్విని ఆంజనేయులు. జీవితం శాశ్వతం కాదు, ఎంత డబ్బు ఉన్న సంపాదించినా ఏదో ఒక రోజు ఈ దేహాన్ని, ప్రపంచాన్ని నమ్ముకున్న వాళ్లను వదిలి వెళ్లక తప్పదు అన్న నిజాన్ని గ్రహించిన అతడి ఆలోచన జీవితంలో ఏదో సాధించాలన్న దిశ సాగింది. ఆ ఆలోచనకు ప్రతి రూపంగా నాయీ బ్రాహ్మణ కుల మార్గదర్శి బీహార్ రాష్ట్ర మాజీ ముఖ్యమంతి స్వర్గీయ కర్పూరి ఠాకూర్ ను స్ఫూర్తి తీసుకొని 2011లో కర్పూరి ఠాకూర్ సామాజిక సేవా సమితిని స్థాపించారు. వృతి రూపంగా అంచెలంచెలుగా ఎదగాలంటే ఎంతో ఓర్పు అవసరం అంతకు మించి ఎదుటి వారి పట్ల సానుకూలంగా వ్యవహరించడం అతి ముఖ్యం. ఇలా అన్నింటా సర్దుకు పోతూ క్షౌర వృత్తి లో అంచెలంచెలుగా ఎదుగుతూ ప్రజాసేవ కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నాడు. సమాజ సేవ కోసం బాధ్యతాయుతమైన కర్యవ్యాన్ని నిర్వర్తించినపుడే సమాజం పురోభివృద్ధి సాధిస్తుందని గుర్తించి అనేక సామాజిక చైతన్య కార్యక్రమాలు చేపడుతున్నాడు అశ్విని ఆంజనేయులు. ప్లాస్టిక్ వినియోగంతో కలిగే అనర్దాలను వివరించడం, నేత్ర దానంపూ ఉన్న అపోహలను తొలగించడానికి ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేసి వైద్యులచే అవగాహన కల్పిస్తున్నారు. కంటి, దంత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి పేదలకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్నాడు. ఓటు హక్కు వినియోగంపై ప్ల కార్డులతో అవగాహన ర్యాలీలు, సదస్సులు నిర్వహి ంచడం, పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటడం పారిశుద్య కార్యక్రమాలు, పేదలకు దస్తుల పంపినీ, ప్రముఖుల జన్మదినోత్సవాల సందర్భంగా పేదలు, అనాద లకు అన్నదానాలు, పండ్లు, దుస్తుల పంపిణీతో పాటు ప్రతి మంగళవారం తన వృత్తిఅయిన క్షౌర శాల బంద్ చేసి పేదలు, అనాథలకు ఉచితంగా హెయిర్ కటింగ్ శిబిరాలు ఏర్పాటు చేసి తన వంతు సేవా కార్యక్రమాలు చేస్తు సమాజ సేవలో ముందుకు వెలుగుతన్నారు కర్పూరి ఠాకూర్ సామాజిక సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు అశ్విని ఆంజనేయులు. అశ్విని ఆంజనేయులు సేవలను గుర్తించిన పలువురు ప్రముఖులు, పలు సంస్థలు అవార్డులు, పురస్కారాలతో సత్కరించారు. 2015లో జిల్లా స్థాయి ఉత్తమ సేవా పురస్కారం, 2017లో రాష్ట్ర స్థాయి ఎన్టీఆర్ ఎక్సలెన్స్ అవార్డు ప్రధానం, 2018లో సావిత్రి భాయి పూలే రాష్ట్ర స్థాయి అవార్డు, 2018లో ఉత్తమ సేవా పురస్కారం, 2019లో రాష్ట్ర స్థాయి స్ఫూర్తి రత్న సేవా అవార్డు, 2022లో సేవా పురస్కారం, 2024లో విశిష్ట ప్రతిభ సేవా రత్న అవార్డు జస్టిస్ చంద్రయ్య చేతుల మీదుగా, 2024లో తెలుగు ప్రైడ్ అవార్డు, 2024 ఉగాది పురస్కారం ఉప్పల శ్రీనివాస్‌గుప్తా చేతుల మీదుగా అందుకున్నట్లు అశ్విని ఆంజనేయులు తెలిపారు. అనాథలు, పేదలకు సేవ చేయడంలో ఉన్న ఆనందం మరొకటి ఉండదని, ప్రజా సేవే పరమావధిగా అనాథల అభ్యున్నతి కోసం పాటు పడాలని, సామాజ హితం కోసం నిస్వార్థంగా ప్రతి పౌరుడు తోటి వారికి కొంత సహాయం చేస్తు మానవత్వాన్ని చాటాలని ఈ సందర్భంగా సామాజిక సేవకులు అశ్విని ఆంజనేయులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

## నిరుద్యోగులకు యువతి, యువతకు సువర్ణ అవకాశం

- బషీరాబాద్ పిఎసిఎస్ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్
- 29న మెగా జాబ్ మేళా



బషీరాబాద్ మేజర్ న్యూస్ మే 27): బషీరాబాద్ మండలం పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలకు పిఎసిఎస్ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ కోరుతూ. తాండూరు శాసనసభ్యులు బొయ్యని మనోహర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుంది. ఈ జాబ్ మేళాకు దాదాపుగా 50 పైగా కంపెనీలు వస్తున్నాయి. 10,000 మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం కోసం నిర్వహిస్తున్న జాబ్ మే లను బషీరాబాద్ మండల ప్రజలు సద్వినియోగం చేసుకొని జాబ్ మేళాలో పాల్గొని ఉద్యోగ అవకాశాలను పొందాలన్నారు. బషీరాబాద్ మండల లో దాదాపు 40 గ్రామాలు నుండి పెద్ద సంఖ్యలో యువత పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు. ఈ జాబ్ మే లకు అర్హత పదో తరగతి నుండి డిగ్రీ చదివిన నిరుద్యోగులు హాజరు కావచ్చు వయస్సు పరిమితి లేదు.ఇంటర్వ్యూ జరుగు స్థలం ఈ వినాయక కన్వెన్షన్ తాండూర్.

# గుండెపోటుతో ఉపాధి కూలీ మృతి

## తిమ్మాయిపల్లిలో గ్రామంలో ఘటన



యాలాల మేజర్ న్యూస్:(మే 27) మండలంలోని తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన అన్నారం హన్మంతు(38) మంగళవారం ఉదయం గ్రామంలో ఉపాధి హామీ పనులకు వెళ్లాడు.పనులు ముగించుకుని తిరిగి వస్తుండగా అకస్మాత్తుగా కిందపడిపోయాడు.గమనించిన కూలీలు తాండూరులోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.వైద్యులు పరిశీలించిన అప్పటికే హన్మంతు మృతి చెందినట్లు నిర్ధారించారు.ఈ ఘటనను ఉన్నతాధికారులకు దృష్టికి తీసుకెళ్లినట్టు ఏపీవో జనార్ధన్ తెలిపారు.

# పశువుల అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు : ఎస్ఐ గిరి




**యాలాల మేజర్ న్యూస్:(మే 27)**

బక్రీద్ పురస్కరించుకొని పశువుల అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని యాలాల ఎస్ఐ హెచ్చరించారు,లక్ష్మీనారాయణపూర్ చౌరస్తాలో చెక్ పోస్టులో వాహనాలు తనిఖీ చేశారు,ఈ సందర్భంగా ఎస్ఐ గిరి మాట్లాడుతూ... జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి ఆదేశాల మేరకు బక్రీద్ పండుగ నేపథ్యంలో పశువుల అక్రమ రవాణా కట్టడి చేసేందుకు ప్రత్యేక చెక్ పోస్టు ఏర్పాటు చేశారు.ఎవరైనా అనుమతి లేకుండా పశువులను అక్రమంగా రవాణా చేస్తున్నట్లు గుర్తిస్తే 100 లేదా స్థానిక పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని,అక్రమ రవాణా పేరుతో గొడవలు సృష్టిస్తే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# రీజినల్ రింగ్ రోడ్డుకు ,నిమ్జ్ కు భూసేకరణ పనులు వేగవంతం చేయాలి : జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు.



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...రీజనల్ రింగ్ రోడ్డు,నిమ్జ్ పూర్తయితే జిల్లాలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి.మంగళవారం కలెక్టరేట్ లో మిని సమావేశ మందిరంలో రెవిన్యూ,నిమ్జ్ ప్రత్యేక అధికారుల తో భూసేకరణ పై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.జిల్లాలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నిమ్జ్, రీజినల్ రింగ్ రోడ్డు ఏర్పాటు కోసం అవసరమైన భూసేకరణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు.నిమ్జ్ కు12500 ఎకరాలకి 7500 ఎకరాలు భూ సేకరణ చేసి సేకరించిన భూమికి రక్షణ కంచెను ఏర్పాటు చేయాలన్నారు.

రీజినల్ రింగ్ రోడ్ పూర్తయితే రవాణా సులభతరం అవుతూ విద్య ,వాణిజ్య, వ్యాపార అభివృద్ధి జరుగుతుందన్నారు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నిమ్జ్ ఏర్పాటుతో మారుమూల ప్రాంతాలైన జహీరాబాద్ నియోజకవర్గాల రూపురేఖలు మారిపోతాయి అన్నారు.

నిమ్జ్ ఏర్పాటుతో ఈ ప్రాంతంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగు పడతాయన్నారు.ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం నిమ్జ్ ఏర్పాటుకు భూములు ఇచ్చిన వారికి నష్టపరిహారం అందించే కార్యక్రమాలు చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ విషయంపై ఆయా గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించి భూ సేకరణ ప్రక్రియ వేగవంతం అయ్యేలా అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఈ సందర్భంగా అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాజెక్టు కోసం ఇప్పటివరకు ఆయా మండలాలలో గ్రామాల వారీగా చేసిన భూసేకరణ వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఇంకా ఎంత సేకరణ చేయాల్సి ఉంది అన్న వివరాలను కలెక్టర్ ఆయా మండలాల రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు.అన్ని గ్రామాలలో ప్రాజెక్టుకు అవసరమైన భూసేకరణ పనులు వేగవంతంగా చేసి నిమ్జ్ ప్రాజెక్టు సకాలంలో ప్రారంభమయ్యేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ( రెవిన్యూ) మాధురి, నిమ్జ్ ప్రత్యేక అధికారి రాజు, జహీరాబాద్ ఆర్డిఓలు, తహసిల్దార్లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# భారీ జాతీయ జెండాను ఏర్పాటు చేస్తాం

## - బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతా సాయినాథ్



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : ఆపరేషన్ సిందూర్ విజయవంతమైన సందర్భంగా సదాశివపేట పట్టణంలో వేలాది మందితో తిరంగా ర్యాలీ నిర్వహించారు. తిరంగా ర్యాలీలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తనయుడు చింత సాయినాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చింతా సాయినాథ్ మాట్లాడుతూ...తీవ్రవాద రూపంలో ఎవ్వరూ దేశంలో అడుగుపెట్టినా వారికదే చివరి రోజని చింత సాయినాథ్ పేర్కొన్నారు. దేశ సరిహద్దుల్లో యుద్ధం జరిగినప్పుడే దేశంపై ప్రేమ ఉండకూడదు. తల్లిదండ్రులపై ఎలాంటి ప్రేమ, అభిమానం ఉంటదో దేశంలో ఉన్న ప్రతి పౌరుడికి అదేవిధంగా ప్రేమ, అభిమానం ఉండాలని సూచించారు. సదాశివపేట పట్టణంలో భారీ జాతీయ జెండాను ఏర్పాటు చేస్తామని చింత సాయినాథ్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా భారత రక్షణ దళాలకు సెల్యూట్ అని చింత సాయినాథ్ అన్నారు.

# తీర్థయాత్రలకు వెళ్లే వారి కోసం ప్రత్యేక రైలు

## - తెలుగు రాష్ట్రాల ప్రజల కోసం జూన్ 14 వ తేదీ నుండి జూలై 13వ తేదీ వరకు

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి.. తీర్థ యాత్రలకు వెళ్ళే వారికోసం రైల్వే శాఖ ప్రత్యేక రైళ్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. తెలుగు రాష్ట్రాల ప్రజల కోసం జూన్ 14 వ తేదీ నుండి జూలై 13వ తేదీ వరకు రెండు ప్యాకేజీలుగా ప్రత్యేక రైళ్లను హైదరాబాద్ నుండి ప్రారంభిస్తున్నట్లు ఐ ఆర్ సి టి సి టూరిజం జాయింట్ జనరల్ మేనేజర్ డి ఎస్ జి పి కిషోర్ ఒక ప్రకటనలో తెలిపారు. యాత్రకి సంబందించిన వివరాలు వెల్లడించారు.ప్యాకేజీ 1: (గంగా రామాయణ పుణ్య క్షేత్ర యాత్ర ఈ యాత్రలో (కాశీ)వారణాసి / అయోధ్య / నైమిశారణ్య / ప్రయాగరాజ్ / శృంగవర్పూర్ ప్రాంతాలు దర్శించవచ్చు. ఈ యాత్ర జూన్ 14 వ తేదీన ప్రారంభమై 22 వ తేదీ వరకు ఉంట్టుంది. దీనికి ఒక్కొకరికి సాధారణ టికెట్టు ధర 16200, 3 ఏసీ ధర 26500, 2 ఏసీ ధర 35000 ఉంటుంది. . ఈ యాత్ర సికింద్రాబాద్ ,భువనగిరి, జనగాం, కాజీపేట, వరంగల్, మహబూబాద్, డోర్నకల్, ఖమ్మం, మధిర, విజయవాడ, ఏలూరు రాజమండ్రి, సామర్లకోట, తుని, దువ్వాడ, పెందుర్తి ,విజయనగరం,పలాస,బరంపూర్,భువనేశ్వర్.మీదుగా.వెళ్తుంది.ప్యాకేజీ 2: (ఐదు జ్యోతిర్లింగ యాత్ర %-%ఉజ్జయిని (మహాకాళేశ్వర్ %-% ఓంకారేశ్వర్) %-% త్రయంబకేశ్వర్ - భీమశంకర్ %-% ఘృష్ణేశ్వర్). ఈ యాత్రలో మహాకాళేశ్వర్ / ఓంకారేశ్వర్ / త్రయంబకేశ్వర్ / భీంశంకర్ / ఘృష్ణేశ్వర్ / ఎల్లోరా / మోవ్/ నాగ్పూర్ ప్రాంతాలు సందర్శించవచ్చు. ఈ యాత్ర జూలై 05 వ తేదీన ప్రారంభమై 13 వ తేదీ వరకు ఉంట్టుంది. దీనికి ఒక్కొకరికి సాధారణ టికెట్టు ధర 14700, 3 ఏసీ ధర 22900, 2 ఏసీ ధర 29900 ఉంటుంది. ఈ యాత్ర సికింద్రాబాద్ కామారెడ్డి నిజామాబాద్ ధర్మాబాద్ నాందేడ్ ముధ డ్ మరియు పూర్ణ మీదుగా వెళ్తుంది.సౌకర్యాలు: రైలు, బస్సు, హెూటల్, అన్ని భోజనాలు (ఉదయం అల్పాహారం, భోజనం మరియు రాత్రి భోజనం), వాటర్ బాటిల్ మరియు టూర్ ఎస్కాట్ సేవలతో సందర్శనా స్థలాలు, (అదనపు ఖర్చు లేదు), ప్రయాణ బీమా, ఇన్సూరెన్స్ అలాగే రైల్వే స్టేషన్ నుండి దేవాలయాలకు ప్రయాణం పూర్తిగ ఉచితం. ప్రతి రైలు లో 718 మంది ప్రయాణికులు ఉంటారు. ప్రతి 70 మందికి ఇద్దరు కోర్డినెటర్లు అందుబాటులో ఉండి అన్ని సావకార్యాలు సమకురుస్తారు. కోచ్ కి ఒక సెక్యూరిటీ గార్డ్ అలాగే రైలు లో సీసీ కెమెరాలతో కూడిన భద్రత ఉంటుందని తెలియజేశారు. టికెట్ బుక్ చేసుకోవాలి అనుకునే వారు వివరాలకు 9701360701, 9281030712, 9281495845,9281030749,9281030750 లకు సంప్రదించాలని మరిన్ని వివరణలకు www.irctctourism.com వెబ్సైట్ ని సంప్రధించాలని ఐఆర్సిటిసి - టూరిజం డి.ఎస్.జి.పి కిషోర్ జాయింట్ జనరల్ మేనేజర్ తెలిపారు.




# జోగిపేట లో ఉరి వేసుకుని వ్యక్తి మృతి

అందోల్ మేజర్ న్యూస్ :ద జోగిపేట పట్టణంలో ఉరివేసుకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి.... పట్టణానికి చెందిన మంగలి శ్రీకాంత్(41) ఆర్థిక ఇబ్బందులు తాళలేక, మనస్థాపంతో ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకుని మృతి చెందినట్లు జోగిపేట ఎస్సై పాండుగౌడ్ తెలిపారు. ఈ మేరకు మతోటి భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఆయన తెలిపారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



మద్దూర్/మేజర్ న్యూస్ : మద్దూరు మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్యాణ లక్ష్మి పథకాన్ని ప్రారంభించింది కేసీఆర్ ఘనతే అని అన్నారు. 10 సంవత్సరాలలో దాదాపు 12 లక్షల మంది లబ్ధిదారులకు చెక్కులను అందజేసినట్లు ఆయన తెలిపారు. కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ద్వారా మంజూరైన 21 మంది లబ్ధిదారులకు చెక్కులను అందజేసినట్లు ఆయన తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాటం నుంచి ఈనాటి వరకు కష్టాలు లేకుండా ఉండేలా కొట్లాడిన ప్రాంతం మద్దూర్ అని ఆయన కొనియాడారు. కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ తదితర సంక్షేమ పథకాలు చేపట్టి పేద ప్రజల అభివృద్ధికి పాటుపడింది కేసీఆర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఎజీ రహీం, బిఆర్ఎస్ మద్దూర్ దూల్మిట్ట మండల అధ్యక్షుడు మేక సంతోష్ కుమార్, మంద యాదగిరి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ ఇర్రి రాజిరెడ్డి, ఆయా గ్రామాల మాజీ సర్పంచ్లు ఎంపీటీసీలు పార్టీ నాయకులు కార్యకర్తలు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మెదక్, రామయంపేట్ మున్సిపాలిటీల అభివృద్ధి, ప్రజారోగ్య రక్షణ శానిటేషన్ లో భాగంగా పటిష్ట.. కార్యచరణ ప్రణాళిక ద్వారా చర్యలు.. : శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు.

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి....మెదక్, రామయంపేట్ మున్సిపాలిటీల అభివృద్ధి, ప్రజారోగ్య రక్షణ శానిటేషన్ లో భాగంగా పటిష్ట.. కార్యచరణ ప్రణాళిక ద్వారా చర్యలు.. చేపడుతున్నట్లుమెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు తెలిపారు.ఈ సందర్భంగా మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ మెదక్ ,రామయంపేట్ మున్సిపాలిటీల పటిష్ట పర్యవేక్షణకు మెదక్ ఆర్డీవో రమాదేవి కు ప్రత్యేక బాధ్యతలు అప్పగించడం జరిగిందని తెలిపారు.మెదక్ నియోజకవర్గంలో వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని శానిటేషన్ పై స్పెషల్ డ్రైవ్ చేపట్టామని చెప్పారు. ప్రజలకు కీటక జనిత వ్యాధులు, మలేరియా, డెంగ్యూ విష జ్వరాలు ప్రజలకు సోకకుండా ఉండేందుకు మెదక్, రామాయంపేట మున్సిపాలిటీలు శానిటేషన్ లో భాగంగా పటిష్ట కార్యాచరణ ప్రణాళికలు ద్వారా ముందుకు పోతున్నామన్నారు.

